క్లుప్తంగా

లూథరన్ చర్చిలో కంచుగంట ఏర్పాటు



కంచుగంటను ఏర్పాటుచేస్తున్న చర్చి సభ్యులు

అరకులోయ: బెంజిపూర్‌లోని లూథరన్ దేవాలయంకు 30 కిలోల కంచుగంటను అందుబాటులోకి తెచ్చారు. అరకులోయ లూథరన్ మిషన్ డైరెక్టర్ బి.ఈ.సంజీవ్‌కుమార్‌తో పాటు సంఘ పెద్దలు లెనిన్‌రాజు, డొంబుర్‌ధర్, నారాయణ, కిల్లో రాజు, గోపాలరావు, ధర్మ, రాజేష్ తదితరులంతా నూతన సంవత్సర ఆరాధనలో భాగంగా కంచుగంటను ప్రతిష్టించారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

అడ్డతీగల: మండల కేంద్రంలోని పార్వతీ సమేత నాగలింగేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో షిర్డీ సాయినాథుని చెంతనే ఉన్న ధుని సప్తమ వార్షికోత్సవం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ధుని పూజ జరిపారు. అనంతరం సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

అడ్డతీగల: మండలంలోని వేటమామిడి శివారు రేణుకా ఎల్లమ్మ దేవస్థానం ప్రాంగణంలోని వేంచేసిన షిర్డీ సాయిబాబా మందిర ప్రతిష్ట వార్షిక ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి, షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజాధికాలు జరిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రగ్గుల పంపిణీ



వృద్ధులకు రగ్గులు అందజేస్తున్న వనవాసీ . ధర్మరక్షా సమితి సభ్యులు

గంగవరం : వనవాసీ ధర్మరక్షా సమితి, ఆంధ్రా వనవాసీ కళ్యాణ ఆశ్రమం ప్రచారక్ పద్మావతి, రాధాకృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులను పంపిణీ చేశారు. స్థానిక బాపనమ్మ తల్లి గుడి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 500మంది వృద్ధులకు రగ్గులను అందజేశారు. చలికాలం దృష్ట్యా అందజేసినట్టు నిర్వాహకులు చెప్పారు. సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ చిన్నాలరావుదొర, వనవాసీ కళ్యాణ ఆశ్రమం కన్వీనర్ శ్రీనివాసుదొర, హిందూ ధర్మప్రచారక్ అబ్బాయిరెడ్డి, పల్లాల విశ్వారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కృష్ణకుమారి, బాలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

4న మండల సమావేశం

రాజవొమ్మంగి: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నట్టు ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. సమావేశానికి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షత వహిస్తారన్నారు. అన్ని శాఖలకు సంభందించిన అధికారులు, పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

వెదురు బుట్టలకు గిరాకీ



బుట్టలు కొనుగోలు చేస్తున్న గిరిజనులు

పెదబయలు: మండల కేంద్రంలోని వారపు సంతలో ధాన్యం నిల్వ చేసే పెద్ద బుట్టలు, చాపలు, గంపలు, కోడి గూళ్లు ఎక్కువగా అమ్మకాలు జరిగాయి. ధాన్యం నిల్వ చేసే పెద్ద బుట్టలు రూ.800 నుంచి రూ.1000 వరకు అమ్మకం చేశారు. గంపలు రూ.300, చేట రూ.100, కోడిగూళ్లు సైజు ప్రకారం రూ.300 నుంచి రూ.700 వరకు విక్రయించారు. మైదాన ప్రాంతం చోడవరం, కోడూరు ప్రాంతాల నుంచి కోడిగూళ్లు తెచ్చి విక్రయించారు. గిరిజన రైతులు పండించిన కొత్త పంటలు ధాన్యం, సామలు, రాగులు ఎక్కువగా జనవరిలో ఇళ్లకు చేరుస్తారు. చేతికందిన పంటను ఇళ్లకు తీసుకుని వెళ్లి తప్పనిసరిగా కొత్తగా తయారు చేసిన పెద్ద బుట్టలు, చాపలను వినియోగిస్తారు.

కోటి ఆశలతో.. కొత్త ఏడాదిలోకి..

- వాడవాడలా న్యూ ఇయర్ వేడుకలు
- ఆలయాల్లో పూజలు.. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- గ్రామాల్లో సేవా కార్యక్రమాలు



న్యూ ఇయర్ కేకును కట్ చేస్తున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ దంపతులు



పాడేరులో కేకు కట్ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి, డాక్టర్ నరసింగరావు దంపతులు, అధికారులు



అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు స్వీట్ తినిపిస్తున్న నేతలు



అరకు ఎంపీ గొడ్డేటి మాధవికి శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ,ఎస్ఐలు

సాక్షి, పాడేరు/ కొయ్యూరు/ అనంతగిరి/ పెదబయలు/ముంచంగిపుట్టు/ రంపచోడవరం/వై.రామవరం /ఎటపాక: న్యూ ఇయర్ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రతి ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు అందంగా దర్శనమిచ్చాయి. ఈ సందర్భంగా చర్చిల్లో శనివారం రాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలన్నీ కళకళలాడాయి. చర్చిల్లో మధ్యాహ్నం ప్రేమ విందు ఏర్పాటుచేశారు. అన్ని ప్రాంతాల్లో శనివారం రాత్రి 10 గంటల నుంచి న్యూ ఇయర్ వేడుకలు ప్రారంభమయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గులు, పాటల, డ్యాన్స్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. యువత, చిన్నారులు థింసా నృత్యాలతో సందడి చేశారు. న్యూఇయర్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఒకొరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త సంవత్సరానికి కొంగొత్తు ఆశలతో స్వాగతం పలికారు.

కొయ్యూరు: మండలంలోని శరభన్నపాలెంలో అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని కొయ్యూరు సీఐ స్వామినాయుడు, ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సాక్షి, పాడేరు: పాడేరులో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, టి.నర్సింగరావు (ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు) దంపతులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అధికారులతో పాటు, అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు, నేతలంతా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులకు పుష్పగుచ్చాలు అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.పాడేరులోని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. అరకులోయ, పాడేరు నియోజకవర్గాల పరిధిలోని నేతలు, ప్రజాప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాడేరు మెయిన్‌రోడ్డులో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజుకు పలువురు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

అరకులోయ: అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ క్యాంపు కార్యాలయంలో ఆదివారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతల సమక్షంలో న్యూ ఇయర్ కేకును ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కట్ చేసి, ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అరకు సీఐ దేముడుబాబుతో పాటు అధికారులంతా ఎమ్మెల్యే పాల్గుణకు పుష్పగుచ్చాలు అందజేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. గద్యగుడలో జరిగిన వేడుకలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు, శైలజ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ఎస్టీ కమిషన్ సభ్యులు కొర్రా రామలక్ష్మి, జంపరంగి లిల్లీ, పెదబయలు జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, అనంతగిరి, పెదబయలు ఎంపీపీలు నీలవేణి, వరహాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ పార్టీ శ్రేణులతో కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఐసీడీఎస్ సీడీపీవో నీలమ, ఎంపీడీవో నగేష్ ఎమ్మెల్యే పాల్గుణను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

హుకుంపేట: మండలంలోని తడిగిరి పంచాయతీ కేంద్రంలో జరిగిన వేడుకలో డాక్టర్ వైఎస్సార్, టీఎస్సార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు చీరలు, దుస్తులను ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ, దండకారుణ్యా విమోచన సమితి వ్యవస్థాపకులు ఏలియ పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ సత్యనారాయణకు సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి బొకేలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో భాగంగా ఎంపీపీ అనూషా, సర్పంచ్ పుష్పలత, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్ వలీ తదితరులు ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

కొయ్యూరు: కృష్ణాదేవిపేటలో చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమించిన జె.రాజులమ్మను సన్మానించారు.రాజేంద్రపాలెంలో ముగ్గులు, పాటల, డ్యాన్స్ పోటీలు నిర్వహించి, విజేతలకు ఎంపీపీ రమేష్, వైస్ ఎంపీపీ నూకాలు, ప్రసాద్ తదితరులు బహుమతులు అందజేశారు.

రాజవొమ్మంగి : స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో క్యాంప్ ఫైర్ ఏర్పాటు చేసి విద్యార్థులు సందడి చేశారు.

గంగవరం: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం ముఖ్యఅతిథులుగా పాల్గొని కేక్ కట్ చేశారు. వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు.జెడ్పీటీసీ బేబిరత్నం జన్మదినోత్సవం కావడంతో ఆమెను పలువురు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చింతూరు: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, వైస్ ఎంపీపీ యడమ అర్జున్, పీఏసీఎస్ చైర్మన్ శ్యామల విజయ్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, బాబూరావు, లక్ష్మారెడ్డి, భీక్షం, పాస్టర్ రాం రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లి, సురేష్‌కుమార్ దంపతులు



ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులు



అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ



ఎటపాకలో ఓ ఇంటి ముందు అందమైన ముగ్గు



అరకులోయ లూథరన్ దేవాలయంలో కేకు కట్ చేస్తున్న క్రైస్తవులు



పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఐటీడీఏ ఏపీవోలు, అధికారులు



చింతూరులో సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఉద్యోగులు



ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు



కట్ చేస్తున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు, శైలజ దంపతులు, నేతలు



జి.మాడుగులలో సీఐ సత్యనారాయణకు శుభాకాంక్షలు చెబుతున్న సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ విజయకుమారి



తడిగిరిలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లి తదితరులు



వై.రామవరంలోని చర్చిలో న్యూఇయర్ వేడుకలు



దుంబ్రిగుడ చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేస్తున్న పాస్టర్ మానిసయ్య



రాజవొమ్మంగి షిర్డీ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ముంచంగిపుట్టులో ఓ ఇంటి ముందు అందమైన ముగ్గు



గంగవరం ఎంపీడీవో కార్యాలయంలో న్యూయర్ వేడుకలు

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

హుకుంపేట: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం చెప్పారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మెరుగైన నిర్వహణ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐటీడీఏ పీవో తీసుకువచ్చిన మూడు నెలల వార్డెన్ విధానాన్ని కచ్చితంగా అమలుచేయాలన్నారు. కొందరు ఈ విధానాన్ని సక్రమంగా అమలుచేయడం లేనట్టు తెలిసిందన్నారు. తడిగిరి పంచాయతీ అల్లంపుట్టు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వార్డెన్ నియామకంలో జాప్యం జరుగుతోందన్నారు. పలు పాఠశాలల్లో ఈ పరిస్థితి ఉందన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో డీడీ, ఏటీడబ్ల్యూవోల పర్యవేక్షణ ఉన్నప్పటికీ హెచ్‌ఎంలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్టు తెలిసిందన్నారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐటీడీఏ అమల్లోకి తీసుకొచ్చిన మూడు నెలల వార్డెన్ విధానాన్ని కచ్చితంగా అమలుచేయాలన్నారు.



జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం

భారీ కొండచిలువ హతం

రాజవొమ్మంగి: స్థానిక పీహెచ్‌సీ సమీపంలో చేను మఖాల వద్ద రోడ్డు దాటుతు కనిపించిన భారీ కొండ చిలువను (సుమారు 8 అడుగులు) రైతులు హతమార్చారు. ఈ పరిసరాల్లో తరచూ మేకపిల్లలు, కోళ్లు మాయమవుతున్నాయని, అందుకు ఈ సర్పమే కారణం అయి ఉండవచ్చని స్థానికులు చెప్పారు. హతమార్చిన పామును ఖననం చేశారు.



పండగలా పింఛన్ల పంపిణీ



సాగర పంచాయతీ పింఛన్లు పంపిణీ చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి



వై.రామవరంలో పాల్గొన్న లబ్ధిదారులు

సాక్షి, పాడేరు: జిల్లా వ్యాప్తంగా ఆదివారం పింఛన్ల పంపిణీ పండగలా జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పింఛన్ సొమ్ము రూ.2750 పెంపుతో లబ్ధిదారుల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తున్నారన్నారు. పింఛన్‌దారులకు ప్రతీ సంవత్సరం సొమ్మును పెంచడం హర్షణీయమన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన వలంటీర్లు ఇంటి వద్దకే తీసుకొచ్చి పింఛన్ అందజేయడం అభినందనీయమన్నారు.

దుంబ్రిగుడ: మండల కేంద్రంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి తదితరులు పింఛన్లు పంపిణీ చేశారు. లీలా రాణి పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని 23 పంచాయతీల్లో పింఛన్ల పంపిణీ శరవేగంగా జరిగింది.

పెదబయలు: మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో 6,157 మందికి రూ.1,76,05,750 వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా పంపిణీ చేసినట్టు ఎంపీడీవో విగ్గిన్స్ తెలిపారు. ఈ నెలలో 304 మందికి కొత్త పింఛన్లు మంజూరైనట్టు చెప్పారు.

కొయ్యూరు: రాజేంద్రపాలెంలో ఎంపీపీ బడుగు రమేష్ పింఛన్లు పంపిణీ చేశారు. బకులూరులో మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు పింఛన్లు అందజేశారు. డౌనూరులో ఎంపీటీసీ బిడిజన అప్పారావు పంపిణీ చేశారు. కొండగోకిరి పంచాయతీలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు 100 మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు మత్స్యరాస విజయకుమారి పింఛన్లు పంపిణీ చేశారు.

చింతపల్లి: అంజలి శనివారం పంచాయతీలో వైస్ ఎంపీపీ వెంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు.

అడ్డతీగల: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పింఛన్‌దారులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు.

రాజవొమ్మంగి: మండలంలోని మొత్తం 6,310 మందికి వైఎస్సార్ పింఛన్ సొమ్ము రూ.1,72,06,000 ప్రభుత్వం మంజూరు చేసినట్టు ఎంపీడీవో బాపన్నదొర చెప్పారు. ఈ నెలలో కొత్తగా 201 పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు.

ఎటపాక: ఎంపీపీ కాక కామేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మిత పాల్గొన్నారు.

వీఆర్ పురం: రేఖపల్లిలో ఎంపీటీసీ విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు పింఛన్లు పంపిణీ చేశారు. రాజుపేటలో సర్పంచ్ శారద, వడ్డిగూడెంలో సర్పంచ్ నరసమ్మలు పింఛన్లు అందజేశారు. ఎంపీపీ కారం లక్ష్మీ, రేఖపల్లి సర్పంచ్ సరోజినీ, రాజుపేట ఉప సర్పంచ్ రాంబాబు, ఉప సర్పంచ్ శ్రీను పాల్గొన్నారు.

చింతూరు: ఏడుగురాళ్లపల్లిలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడమ అర్జున్, పీఏసీఎస్ చైర్మన్ శ్యామల విజయ్‌రెడ్డి, ఉప సర్పంచ్ భూక్యా బాబూరావు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దార్రెలలో పింఛన్ అందిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు



బొండాపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వలంటీర్లు, నేతలు



రాజేంద్రపాలెంలో పింఛన్ పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



జి.మాడుగులలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ విజయకుమారి



అంజలి శనివారం పంచాయతీలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ వెంగళరావు



దుశ్శర్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు



మారేడుబాక గ్రామంలో పింఛన్లను పంపిణీ చేస్తున్న సచివాలయ సిబ్బంది



ఎటపాకలో పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



రేఖపల్లిలో పెంచిన పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం



ఏడుగురాళ్లపల్లిలో లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు